Telugu Bhakti Pages
www.telugubhakti.com

# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

## రాగము - నాదనామక్రియ - ఆదితాళము

ఏతీరుగ నను దయజూచెదవో - ఇనవంశోత్తమ రామా
నాతరమా భవసాగర మీదను - నళినదళేక్షణ రామా ॥ఏ॥

శ్రీరఘునందన సీతారమణా శ్రితజనపోషక రామా
కారుణ్యాలయ భక్తవరద నిను - గన్నది కానుపు రామా ॥ఏ॥

క్రూర కర్మములు నేరకచేసితి - నేరములెంచకు రామా
దారిద్ర్యము పరిహారము సేవవె - దైవశిఖామణి రామా ॥ఏ॥

వాసవకమలభవామరవందిత - వారిధిబంధన రామా
భాసురవర సద్గుణములు గల్గిన - భద్రగిరీశ్వర రామా ॥ఏ॥

వాసవనుత రామదాసపోషక - వందనమయోధ్యరామా
దాసార్చిత మాకభయ మొసంగవె - దాశరథీ రఘు రామా ॥ఏ॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/